కథ

# ''రమి ంచు వారెవరురా...రఘోత్తమా నిను వినా...' రసవత్తరంగా వినబడుతోంది సన్నాయి మేళం!

మామిడి తోరణాల వగరు వాసనలు, మల్లెల పరిమళాలు, పట్టు చీరల రెపరెపలు...హడావుడీ కోలాహలం! అందుకే కాబోలు తాపీ వారు ''పెళ్ళంటే ఒక సందర -ఒక సంతోషం...'' అన్నారు.

చాలా కాలం అయిందనుకుం నేనిలా పెళ్ళికి హాజరై! క్షణం తీరిక దొరకని బిజీ లైఫ్‌లో ఫంక్షన్లకి వచ్చేదాకా క్కడా? నా తరపున నా శ్రీమతే అన్ని వేడుకలకీ హాజరవుతూ వుంటుంది.

# ఓ చిన్నచుక్క...ఎంచక్కా

శ్రావ్యంగా వినబడుతున్న సన యి మేళం...ఎప్పటివో స్మృతులను మేల్కొ పు తోంది. వాటిని ఆస్వాదించబోతున్న నా ష్టి పెళ్ళి మండపం దగ్గరకొస్తున్న మాధవి ుద పడింది. నెమలి కంఠం రంగు పట్టు లో అందంగా...హుందాగా వుంది. నలభైల్లో పడ్డ వయసనీ, ఇద్దరు పిల్లల తల్లని, చెప్పినా న ్లా లేదు. ఇరవై రెండేళ్ళ నాటి మాధవి లానే వు ు.

''ఇదేం చోద్యమే తల్లీ...నీకు రోజు ( ుకి వయసు పెరుగుతోందా-తరుగుతో ''' మాధవి వైపు ఆశ్చర్యంగా చూస్తూ బుగ్గలు న ్కు కుంది ఆమె పిన్ని.

మాధవి నవ్వింది.

మందారాలు విచ్చినట్టున్న ఆ నవ్వు నన్ను సమ్మోహితుణ్ణి చేసింది. మాధవి అక్కడి నుంచి కదిలే వరకూ ఆమె వైపే చూస్తుండిపోయాను.

ఆ మొహంలో స్పష్టంగా కనిపిస్తున్న సంతృప్తి, సంతోషం... అవే ఆమెకో ప్రత్యేకమైన అందాన్ని తెచ్చి ట్టా యేమో!

పెళ్ళికూతుర్ని తీసుకొస్తున్నారు కాబ ు, సన్నాయి మేళం వాళ్ళు ''కొత్త పెళ్ళికూ రా రారా'' అంటూ జోరుగా వాయిస్తున ు. కొద్దిగా తలవంచుకొని నడిచొస్తున్న పెళ ూ తురు...చెక్కిలి మీద అందంగా దిద్దిన ష్టి చుక్క...దాన్ని చూస్తుంటే కొన్ని సంవత్సరా గా మనసు మారుమూలల్లో నిద్రాణమై వున్న ఒ పక మేదో ఒళ్ళు విరుచుకొని నిద్రలేస్తున్న సవ్వడి.

ఒక అపురూపమైన జ్ఞాపకం మాటలు చ్చి, కళ్ళముందు నిలిచి పలకరిస్తోంది. జ్ఞాపకాల పల కరింతలూ, పలవరింతలూ ఎక్కువ కాబోలు

★★★

మొదటిసారి మాధవిని చూసిన క్షణం ం టిదో కానీ, గుండెలో చేరి, మరి కదలనని తిష్టవేసుక్కూర్చుంది. వలపు గాలులు సుడిగాలిలా వీచాయి. నేను ఉక్కిరి బిక్కిరి అయిన మాట నిజం!

పెదనాన్నగారి అమ్మాయి కుముద పెళ్ళికి వచ్చినప్పుడు చూసాను మాధవిని మొదటిసారి. అమ్మకి ఆడపిల్లలు లేకపోవడంతో, ఒక ఆడపిల్ల పెళ్ళి చేయాలన్న ముచ్చటతో తనే ఖర్చులు పెట్టుకుని, కుముద పెళ్ళిని మా ఇంట్లోనే జరిపించింది. కుముద పెళ్ళి హడావిడి అంతా మాధవిదే. ఆ వారం రోజులూ ఇక్కడే మకాం పెట్టింది. ఇక ఇల్లంతా సందడే సందడి. ఇంట్లో బొంగరంలా గిరగిరా తిరుగుతున్న మాధవిని చూసుకొని అమ్మ ఎంత మురిసిపోయిందో. ఈ పిల్ల తన కోడలైతే బావుణ్ణు అని కోరుకుంది కూడా! నాన్న కూడా, కళ్ళజోడు లోంచి చూసీ చూడనట్టు చూస్తూ ముసిముసి నవ్వులు నవ్వుకునేవాడు.

ఆ తెల్లవారు జామున ఎందుకో హఠాత్తుగా మెలకువ వచ్చింది. దాహం వేసి లేచాను. గది తలుపులు తీసుకొని హాల్లోకి వచ్చాను. హాలు నిండా జనమే. పగలంతా పనుల్లో అలసిపోయి వున్నారేమో, ఆదమరచి నిద్రపోతున్నారు.

వంటింటి వైపు వెళ్ళబోతూ ఆగి వెనక్కి చూసాను. కుముద పక్కనే పడుకుని నిద్రపోతూంది మాధవి. అప్రయత్నంగా నా అడుగులు అటువైపు పడ్డాయి. దగ్గరగా వెళ్ళి నిలబడ్డాను.

పగలంతా అటు తిరిగి, ఇటు తిరిగి అలసిపోయింది కాబోలు...మంచి నిద్రలో వుంది. పొడుగాటి జడ మెడ కిందిగా సాగి, మెలికలు తిరిగి నడుం వంపులో దాక్కుంది. కిటికీ లోంచి సూటిగా పడుతున్న తెల్లవారు జాము వెన్నెల, ఆ ముఖారవిందాన్ని తాకి మురిసిపోతూ జారిపోతోంది.

తన ప్రతీ మాటలో, ప్రతీ కదలికలో అహ్లాదాన్ని వెదజల్లే ఓ ఆడపిల్లని, ఆ చిరునవ్వు మోమును స్పృశించాలని వెన్నెలకి మాత్రం కాంక్ష వుండదూ?

సవ్వడి కూడా నిశ్శబ్దాన్ని ఆపాదించుకుని ఆదమరచి నిద్రపోయే సుందర దృశ్యాన్ని...అలా చూస్తూ వుండిపోయాను.

ముని మాణిక్యంగారి 'కాంతం' గుర్తొచ్చింది.

''వెన్నెలలు ఆమె జడపై, జడలోనున్న మల్లె పూలపై, ఆమె ముఖముపై, ముక్కు పుడకలపై, కపోలములపై, కనురెప్పలపై, కాలి మట్టెలపై, పట్టాలపై, తళతళలాడి, మిలమిల మెరిసి, ఆమె చెక్కిళ్ళపై పొరాడి, చేలాంచలములపై జీరాడి, ఆమెను జోకొట్టి నిద్రపుచ్చాయి...''

ఎంత సుందరమైన వర్ణన! ఇలాంటి దృశ్యం చూస్తే కవిత్వం ఉప్పొంగక ఏం చేస్తుంది? అలాగే రెప్ప వాల్చక మాధవినే చూస్తున్న నాలో హఠాత్తుగా ఓ చిలిపి ఊహ ఉదయించింది.

హాల్లో నిలువుటద్దం పక్కగా వున్న అలమారు దగ్గరకెళ్ళి, గబగబా కాటుక భరిణ వెతికాను. వెంటనే దొరికింది. దాన్ని అందుకుని, వెంటనే తిరిగి మాధవి దగ్గరికి వచ్చాను. శబ్దం చేయకుండా మోకాళ్ళమీద వంగి కూర్చున్నాను.

లేత కొబ్బరి లాంటి చెక్కిళ్ళని ఒక్కసారి నిమరాలనిపించింది. మెలకువ వచ్చి లేస్తుందేమోనని నిగ్రహించుకున్నాను. చేతిలోని కాటుక భరిణ మూతతీసి, చూపుడు వేలితో అద్ది, మాధవి ఎడమ చెక్కిలిపైన చుక్క పెట్టాను.

అద్దాన్ని తాకిన అనుభూతి కలిగింది. ఆ చెక్కిళ్ళు అంత నునుపుని ఎలా సంతరించుకున్నాయో మరి! బుగ్గన చుక్కతో మాధవి మరింత అందంగా కనిపించింది. కాస్సేపు అలాగే చూసాను.

క్షణం తర్వాత నిశ్శబ్దంగా అక్కడి నుండి లేచి, వడివడిగా నా గదిలోకి వచ్చేసాను. తెల్లారి లేచాక మాధవి ఎలా ఖంగుతింటుందో వూహించుకుని నాలో నేనే నవ్వుకున్నాను. తెల్లవారడానికి ఎక్కువ సమయం కూడా లేదు.

ఆ తర్వాత నాకిక నిద్రపట్టలేదు. సూర్యోదయం అవుతుండగా లేచి పెరట్లోకి వచ్చాను. ఉదయపు లేతగాలి అలలు అలలుగా తేలి వస్తోంది.



సూర్యుడు తూరుపు దిక్కున అరుణ వ ంలో మెరిసిపోతున్నాడు. సూర్యోదయాన్ని చ స్తూ బ్రెష్ చేసుకుంటున్నాను. మాధవి గాలి మా రంలా నా దగ్గరకి దూసుకు వచ్చింది.

''నా బుగ్గన చుక్కెందుకు పెట్టావు? నా ఎదురుగా నిలబడి నిలదీసింది.

ఆ చుక్కని చెరిపే ప్రయత్నం చేసింది కా లు, చెరిగి ఇంకా పొడుగ్గా అయింది. వస్తోన్న ్వని దాచే ప్రయత్నం ఏదీ చెయ్యలేదు నేను.

''నవ్వుతావేంటి? ఎందుకు పెట్టావు... ు'' కయ్యానికి దిగింది.

''ఇది మరీ బాగుంది. ఇంట్లో అంత ంది వుండగా నేనే పెట్టానని ఎందుకనుకుంటా ?'' అమాయకంగా అడిగాను.

''ఇంకెవ్వరికీ నా బుగ్గన చుక్కపెట్టే ధైర్యం లేదు. నీకు తప్ప...'' చివరి మాటని వత్తు పలికింది.

''నీ బుగ్గన చుక్క పెట్టడానికి కూడా ధైర్యం కావాలా'' అన్నాను ముద్దొస్తున్న ఆ మొహాన్నే తదేకంగా చూస్తూ!

''మరి...నా ఒంటిమీద చెయ్యి వేయడానికి ఎన్ని గుండెలు కావాలి?'' అంది అతిశయంగా!

''ఏమో మరి! నాకున్నదైతే ఒక్కటే గుండె...''

''జోకులాపి ముందు విషయం తేల్చు. నాక్కానీ కోపం వచ్చిందంటే...'' కళ్ళు పెద్దవి చేస్తూ అంది మాధవి.

# విశారద

''సరె..సరె...చెబుతాను. రాత్రి మెలకువ వచ్చినప్పుడు చూసాను. కిటకీలో నుండి పడుతున్న వెన్నెల్లో ముద్దొచ్చావు. మునిమాణిక్యంగారి కాంతం గుర్తొచ్చింది. అందుకే...'' కావాలని సాహిత్యాన్ని ప్రస్తావించాను. సాహిత్యం పేరెత్తితే చాలు మాధవి సర్వం మరచిపోతుంది.

నేననుకున్నట్టుగానే ఆమెలో కోపం పూర్తిగా చల్లారింది.

''అయితే...అలా పెట్టెయ్యడమేనా?'' అంది మూతి బిగించి. బిగించిన నోరు ఎర్రని లక్కపిడత ని గుర్తు తెచ్చింది.

''అయినా...ఆడపిల్లలు నిద్రపోయేటప్పుడు బుగ్గన చుక్కలు పెట్టేవాడేం హీరో? మెలకువగా వున్నప్పుడే పెట్టాలి...'' బావిగట్టు మీద తీరిగ్గా కూర్చుంటూ అంది.

''మెలకువగా ఉన్నప్పుడు ఎవ్వరూ బుగ్గన

చుక్కలు పెట్టించుకోరు...''

''సరే. అదీ చూద్దాం. మనిద్దరికీ ఇప్ప ు ఓ పందెం. నువ్వు నాకు నిద్రపోయేట ుడు పెట్టావు. నేను- నువ్వు మెలకువగా వున్న ప్పుడే పెడతాను. అదీ నీ పర్మిషన్‌తో- అదీ క ుద పెళ్ళయ్యే లోపు...'' అంది సవాల్ చేస్తున్న .

నేను ఆశ్చర్యంగా చూసాను. ''ఏమిటి' నేను మెలకువగా ఉన్నప్పుడు, నా పర్మిషన్‌తో, ఈ పెళ్ళయ్యే లోపు. అంటే ఇరవై గంటలలో నా బుగ్గన చుక్క పెడతావా? ఇంపాజిబుల్... తల అడ్డంగా తిప్పాను.

''చూద్దామా? టైము చూసుకో. ఈ షం నుండీ ఇరవై గంటలలోపు...నేననుకున్నది చేస్తాను. నువ్వు మాత్రం తప్పించుకో లే నా ముందు తలవంచి మరీ నా చేత నీ బుగ్గమీద ుక్క పెట్టించుకుంటావు...'' ధీమాగా అంది మ వి.

నేనేదో అనబోయేంతలో అమ్మ వచ్చిం

''మాధవీ! ఇక్కడున్నావా, నీకోసం ంతా వెతుకుతున్నాను. త్వరగా రా ఓసారి విడి ంటికి వెళ్ళాలి''

మాధవి హడావుడిగా అమ్మ వెనకే ళ్ళిపో యింది.

మాధవి పెట్టిన గడువు ఇరవై గంటలే ంది. అందులో అప్పుడే అయిదు నిముషాలు చిపో యాయి. కౌంట్‌డౌన్ మొదలయింది.

అయినా మాధవి ఏ ధైర్యంతో ఈ ప ానికి దిగింది. ఎలా గెలుస్తాననుకుంటోంది. 'నా ుగ్గన చుక్క పెట్టు' అంటూ నేనెలా తల వంచు నను కుంది?

ఎవరు గెలుస్తారో...ఎవరు ఓడిపో ారో తర్వాతి విషయం. నాకీ పందెం చాలా థ్రి ంగ్‌గా వుంది. నా పర్మిషన్‌తోనే నా బుగ్గన చుక్క పెడు తుందా? ఎలా? అసాధ్యం కదూ...!

ఆలోచిస్తూనే స్నానానికి వెళ్ళాను. ఆ ర్వాత పెళ్ళి పనులతో ఎంత బిజీగా వున్నా, ఈ యం మాత్రం మరచిపోలేదు. మధ్యాహ్నం భ ోనాల య్యాయి. ఇంటి నిండా జనం...హడ పుడి. అందరి మధ్య మాధవి అప్పుడప్పుడు మెరుపులా మెరిసి మాయమవుతోంది.

సమయం మూడు కావస్తోంది. ఇరవై గంటల్లో ఎనిమిది గంటలు గడిచిపోయాయి. మాధవి పందెం విషయం మరిచిపోయినట్టు..పనుల్లో మునిగి తేలుతోంది. మళ్ళీ మా ఇద్దరికీ మాట్లాడు కునే అవకాశం కూడా దొరకలేదు. నాతో పందెం సంగతి మాధవి మరచి పోలేదు కదా అన్న అను మానం కూడా వచ్చింది నాకు.

ఈ సిసింద్రి మరచిపోవడమా అనిపించింది అంతలోనే. ''చూద్దాం కానీ... ఏం చేయబో తోందో...'' అనుకున్నాను...సస్పెన్సు సినిమా చూస్తున్నంత ఉత్కంఠతో!

నేను పనిమీద బైటకెళ్ళి ఇంటికొచ్చేసరికి చీకటి పడిపోయింది. వస్తూనే మాధవికోసం ఇల్లంతా గాలించాను. ఎక్కడా కనిపించలేదు. టైము చూసాను. ఏడు కావస్తోంది. ఇక తొమ్మిది గంటల సమయం మాత్రమే వుంది.

ఇల్లంతా జాతరలా వుంది. ఇంత హడావుడి మధ్య మాధవి పందెం ఎలా గెలుస్తుంది? ఏ పని చేస్తున్నా నా కళ్ళు మాధవి కోసం వెతుకుతూనే వున్నాయి.

రాత్రి ఎనిమిదవుతుండగా...అర డజను మంది అమ్మాయిలతో, చేతిలో కుంకుమ భరిణతో వచ్చింది. విడిదింటిలో ఆడవాళ్ళకి బొట్టు పెట్టి, భోజనాలకి పిలిచి వచ్చింది కాబోలు! ఎర్రటి జరీ బోర్డరున్న పాలనురుగు లాంటి తెల్లని చీరలో చుక్కల్లో చందమామలా మెరిసిపోతోంది.

పెరట్లోని మల్లెమొగ్గకి నడకొచ్చి, లోపలికి నడిచొస్తున్నట్టుగా వుంది. నా పక్కనుండే నడచి లోపలికెళ్ళింది. వెళ్ళేముందు క్షణంలో సగం సేపు నన్ను చూసి నవ్వింది... ఏమీ ఎరుగనట్టు అమాయకంగా!

మాధవి అంతే! చేసేది చేస్తుంది. అమాయకంగా నవ్వుతుంది.

రాత్రి భోజనాలు కూడా అయ్యాయి. టైము పదకొండు దాటింది. తెల్లవారు జాము ముహూర్తం కావడంతో...ఇంట్లో సందడి సద్దుమ ణగ లేదు సరికదా, హడావుడి మొదలైంది. బైట పందిరి కింద కుర్చీలు వేయిస్తున్నా, నా దృష్టి మాత్రం టైముమీదే వుంది. ముహూర్తం దగ్గర పడుతోంది. గడువుకి ఇక రెండు గంటలే మిగి లింది. మాధవి ఓడిపోవడం ఖాయం అనుకు న్నాను నవ్వుకుంటూ!

పెళ్ళి మండపాన్ని అలంకరిస్తున్న ఒకతను వచ్చి, ''పురికొస కావాలండి'' అన్నాడు.

ఇంట్లోకి వచ్చాను. స్టోర్‌రూమ్ వైపు నడుస్తూ- గదిలోకి తొంగి చూసాను. పెళ్ళికూతుర్ని అలంకరిస్తున్న బృందంలో వుంది మాధవి.

స్టోర్‌రూమ్‌లోకి వెళ్ళి...అడ్డదిడ్డంగా పడేసిన సామాన్ల మధ్య తాడు కోసం వెతుకుతున్న నేను, వెనక అలికిడైతే తలతిప్పి చూసాను.

మాధవి లోపలికొస్తూ తలుపులు మూస్తోంది.

నేను కంగారు పడ్డాను.

''ఏయ్...ఏవిటది? తలుపులెందుకు మూస్తు న్నావు?'' అడిగాను కంగారుగా!

మాధవి మాట్లాడలేదు. తాపీగా లోపల గడియ కూడా వేసింది.

''ఏం చేస్తున్నావో నీకు తెలుస్తోందా?'' తలుపు గడియ తీయబోయాను.

మాధవి తీయనీకుండా అడ్డంగా నించుంది. నన్ను చూసి నవ్వింది.

అదే నవ్వు...అమాయకంగా..నన్ను క్లీన్ బౌల్డ్ చేసే నవ్వు!


''పిచ్చిమొద్దూ...నీ అల్లరే నీది తప్పు నీకేం తెలియదు. ఎవరైనా చూస్తే బావుండదు. తలుపు తియ్యి...'' బ్రతిమాలుతూ అన్నాను.

మాధవి ఈసారీ మాట్లాడలేదు. అలాగే నవ్వుతూ నించుంది.

''చెబుతూంటే నీక్కాదూ? పక్కకు జరుగు తలుపు తీస్తాను...'' కోపాన్ని నటించాను.

మాధవి పులుకూ పలుకూ లేకుండా అలాగే నించుంది. నవ్వుమాత్రం పెదవుల మధ్యనుండీ వేడుకగా తొంగిచూస్తోంది.



''మాధవి ప్లీజ్...చెప్పిన మాట విను... రైనా ఇటొస్తే బాగుండదు. అర్థం చేసుకో..''

''......''

''అసలేంటి నువ్వు? మంచిగా బితే వినవా?'' మాధవికి అతి సమీపంలోకి వచ్చి లబడ్డాను.

మాధవి కళ్ళెత్తి చూసింది. ఎంత అం మైన కళ్ళు. వూరి చెరువులోని కలువ పూలు ర్తొచ్చాయి. నేనంత దగ్గరగా వచ్చి నిలబడ్డా, ధవి అదురూ బెదురూ లేకుండా అలాగే నించు . ఆ కళ్ళల్లోకి చూస్తుంటే నేను నిలువెల్లా క ిపోతూన్న భావన...

''తలుపు తీయవా...'' లాలనగా అడిగ ం.

''తీస్తాను...'' చాలా సేపటికి నోటి ము ్యలు రాలాయి.

''హమ్మయ్య...'' అనుకునే లోపలే ఉ ్రపడేలా చేసింది.

''నువ్వు బుగ్గన చుక్క పెట్టించుకుంటే ..'' షరతు పెట్టింది.

'ఈ పిల్ల సామాన్యురాలు కాదు సువ ..' అని అబ్బుర పడ్డాను.

''పెట్టించుకోకపోతే...'' మాధవినే నిశ ంగా చూస్తూ ప్రశ్నించాను.

''తలుపు తీయబడదు...'' ఖచ్చి ంగా చెప్పింది.

''నేను పెట్టించుకోను...''

''నేను తలుపు తీయను''

బయట అడుగుల చప్పుడు...అంత ేనే తలుపు తట్టిన సవ్వడి...నేను కంగారు ప ు. మాధవి కాస్త కూడా కంగారు పడలేదు. త ుపు దగ్గర నుంచి అంగుళం కూడా కదల ు. మొండిగా అలాగే నించుంది.

''వినపడ్డం లేదూ? ఎవరో తలుపు కొ తున్నారు. పక్కకు జరుగు. తలుపు తీస్తాను ..'' గాభరాగా అన్నాను.

''మరి త్వరగా బుగ్గన చుక్క పెట్టిం కో తీస్తాను...'' పట్టుదలగా అంది.

నేనూ పట్టుదలకి పోతే...? ఒక ఆడపిల్ల అనవసరంగా అల్లరవుతుంది.

అందుకు నా సంస్కారం ఒప్పుకోలేదు. మాధవికి నా మనసు తెలుసు కాబట్టే, చాలా తెలివిగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంది.

బైట మళ్ళీ తలుపు తట్టిన శబ్దం. చేసేది లేక తల వంచాను.

మాధవి విజయ గర్వంతో నవ్వుకుంటూ, గుప్పిటలోని కాటుక భరిణ మూత తీసింది. చూపుడు వేలితో కాటుక తీసి నా వైపు చూసి ''ఊఁ...ఇంకాస్త తల వంచు'' అంది. వంచాను!

వెన్నెలాంటి మనసుకి, మనసులోని చెలిమికి, చెలిమిలోని సొగసుకి, తల వంచి నిలబడ్డాను.

మాధవి నావైపు మురిపెంగా చూస్తూ బుగ్గన చుక్క పెట్టింది.

''బాగున్నావు పెళ్ళికొడుకులా...'' అంది నవ్వుతూ.

అల్లరి పనికి తోడు, కాంప్లిమెంటు కూడాను!

''ఇప్పుడు టైమెంత అయింది?'' అడిగింది తిరిగి కాటుక భరిణకు మూత పెడ్తూ.

''రెండు గంటలు...'' చెప్పాను బుద్ధిమంతుడిలా.

''మన పందెం గడువుకి గంట ముందే అనుకున్నది చేసాను. గెలిచాను...'' అంది గర్వంగా.

''రాక్షసీ...'' అన్నాను కసిగా!

''అవునా?'' అంది విజయోత్సాహంతో మిడిసిపడ్తూ!

''అవును. రాక్షస గణంలో పుట్టి వుంటావు. అందుకే ఇలా ఏడిపించుకు తింటున్నావు...'' అంటూ తలుపు తీయబోయాను.

''ఆగు- నువ్విలా ఈ తలుపు వెనక నిలబడు నేను తీస్తాను...'' అంది.

నేను తలుపువెనుక సర్దుకుని నిలబడగానే తను తలుపు తీసింది.

''ఏం చేస్తున్నావే మాధవీ- తలుపులు మూసుకుని మరీ...'' అంటూ మా పక్కింటి అమ్మాయి సీత లోపలికి రాబోతూంటే, మాధవి చప్పున ఆ అమ్మాయి చెయ్యి పట్టుకుని బైటకి లాక్కెళ్ళింది. ''చెబుతానురా...'' అంటూ!

వాళ్ళు వెళ్ళిపోయాక, రెండు క్షణాలకి నేనూ బైటపడి హాయిగా ఊపిరి పీల్చుకున్నాను.

ఆ విధంగా మా పందెంలో మాధవే గెలిచింది.

ఆ తర్వాత పెళ్ళిలో, జోరుగా మ్రోగే సన్నాయి మేళాల చప్పుడులో, మాధవికి మాత్రమే వినపడేలా చెప్పాను.

''నీ తెలివికి నా జోహార్లు మాధవీ...''

''నీ సంస్కారానికీ నా జోహార్లు వంశీ..'' మెరుస్తోన్న కళ్ళతో బదులిచ్చింది.

★★★

మంగళ సూత్రధారణ జరుగుతోంది కాబోలు...జోరుగా మ్రోగుతూన్న సన్నాయి మేళాలు నన్నీ లోకంలోకి తెచ్చిపడేసాయి.

జ్ఞాపకాలెంత మధురమైనవి! మనిషి వున్నంత వరకూ నీడలా వెన్నంటే వుంటాయి.

''జ్ఞాపకం వేకువ లాంటిది- ప్రశాంత దివసారంభాన్ని తొలి సూర్యకిరణం వలే- వర్తమానపు అనుభూతిపై పొడుస్తుంది...'' అన్నాడందుకే ఇంద్రగంటి శ్రీకాంతశర్మ తన ''అనుభూతి గీతాల్లో!''

''ఏవిటీ...మీలో మీరే నవ్వుకుంటున్నారు...?''

తల పక్కకి తిప్పి చూసాను. మాధవి నవ్వుతూ చూస్తోంది.

''బుగ్గన చుక్క...ఎంచక్కా గుర్తొచ్చి...'' చిలిపిగా చూస్తూ అన్నాను.

మాధవి కళ్ళలో వింత మెరుపు మెరిసింది. ఏదో చెప్పబోయేంతలో...

''ఏవిటీ మొగుడూ పెళ్ళాలిద్దరూ నవ్వుకుంటున్నారు?'' అంటూ మాధవి పిన్నమ్మ వచ్చింది మా దగ్గరికి.

''ఏం లేదు పిన్ని...ఆయనకి అక్షింతలివ్వడానికి వచ్చాను...'' అంటూ నా చేతిలో అక్షింత లుంచి ఆవిడతో వెళ్ళిపోయింది మాధవి.

వెళ్తూన్న మాధవినే చూస్తూ అనుకున్నాను, ''ఇరవై రెండేళ్ళ మా దాంపత్య జీవితం నిత్యనూతనంగా వుండటానికి కారణమేమిటి?'' నన్ను నేనే ప్రశ్నించుకున్నాను.

సరైన సమాధానం దొరకలేదుకానీ, జీవితంలో ముఖ్యమైన మలుపులకి దారితీసిన సంఘటనల్ని, జ్ఞాపకాలని అప్పుడప్పుడూ రెన్యూ చేసుకుంటుంటే, జీవితం ఎప్పుడూ ఫ్రెష్షుగా, అప్పుడే విచ్చిన పువ్వులా అందంగా...ఆనందంగా వుంటుందనుకుంటా!

నా బుగ్గన చుక్కని ధైర్యంగా పెట్టిన మాధవి, రెండు నెలలైనా తిరక్కుముందే నా పక్కన పీటల మీద బిడియంగా ఒదిగి కూర్చుంది.

ఆ నాటి బుగ్గన చుక్క...ఎంచక్కా మనసులో జ్ఞాపకాల పరిమళాలను వెదజల్లే కస్తూరి చుక్కే అయింది.

మనిషి జీవితానికి ఇలాంటి జ్ఞాపకాలు ఒకటి రెండు చాలనుకుంటా... హృదయాంబరాన సదా సంబరంతో సుధా వృష్టిని కురిపించేందుకు! ★

